News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :185 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 22, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



వివరాలు 2లో..




# వారివి వెర్రి కూతలు... మావి అభివృద్ధి బాటలు



- రైతు రుణమాఫీ సహా.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- టీ ఎస్ పీఎస్సీ ని ప్రక్షాళన చేశాం
- జాబ్ కేలెండర్ తో నిరుద్యోగులకు అండగా నిలుస్తాం
- రైట్ ఛాయిస్- శీనన్న ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి
- గతంలో మాదిరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచన
- మంత్రి పొంగులేటి సేవాభావం అభినందనీయం: ఎంపీ రఘురాం రెడ్డి

## అదానీ కంపెనీల్లో సెబీ చైర్మన్ పెట్టుబడులపై
# నేడు దేశవ్యాప్త ఆందోళనలు



- ఆదానీ కంపెనీలో సెబీ చైర్మన్ భర్త పెట్టుబడులపై జేపీసీ డిమాండ్ పై నేడు దేశవ్యాప్త ఆందోళనలు
- విజయవాడలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ మధుయాష్కి గౌడ్

ప్రధాని మోడీ తన మిత్రులైన ఆదానీ, అంబానీల కోసం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నాడని ఏఐసీసీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ విమర్శించారు. విజయవాడలోని ఆంధ్ర రత్నా భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదానీ తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం స్టాక్ మార్కెట్ లో షేర్ల ధరలను కృత్రిమంగా పెంచిన ఆరోపణలపై విచారణ చేయాల్సిన సెబీ చీఫ్.. తిరిగి ఆదానీ కంపెనీలలోనే పెట్టుబడులు పెట్టడం రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసానికి

వివరాలు 2లో..

## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం
# భూ సేకరణ ప్రారంభించండి

- రెండు పార్ట్‌ల్లో పురోగతిపై రోజువారీ సమీక్ష చేయాలి
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో మార్పులకు సూచన
- భూ సేకరణలో పారదర్శకంగా వ్యవహరించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) పురోగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ పురోగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు.. ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో

వివరాలు 2లో..

## అచ్యుతాపురం సెజ్ ఘటన..
# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.50 వేలు

వివరాలు 2లో..

# వైసిపి హయాంలో విద్య వ్యవస్థ నిర్వీర్యం : మంత్రి సవితమ్మ



గత వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు. బుధవారం మోపిదేవి మండల కేంద్రములో ఉన్న ఎంజేపీ బాలుర వసతి గృహాన్ని మంత్రి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు అందించాలని సూచించారు. వసతి గృహంలో వంట గదులు బోజన నాణ్యతను పరిశీలించారు. అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు



## జన్వాడ ఫాంహౌస్ బఫర్ జోన్ లో ఉంటే దగ్గరుండి
# కూలగొట్టిస్తా

తన పేరుతో ఎలాంటి ఫామ్ హౌస్ లేదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలిసిన మిత్రుడిది లీజుకు మాత్రమే తీసుకున్నానని చెప్పారు. జన్వాడలో ఉన్న ఫామ్ హౌస్ బఫర్ జోన్ లో ఉంటే తానే దగ్గరుండి కూలగొట్టేందుకు సహకరిస్తా.. తప్పు ఉండి కూల్చేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మంత్రి పొంగులేటి, కేవీపీ, పట్నం


వివరాలు 2లో..

# నేరం చేయాలంటే భయపడాలి

- తప్పు చేస్తే శిక్ష ఖాయమనే సందేశాన్ని నేరగాళ్లకు పంపాలి
- రాజకీయ ముసుగులో అరాచకాలు చేస్తే కఠిన చర్యలు
- శాంతిభద్రతలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

రాష్ట్రంలో ఎవరైనా నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని, తప్పు చేస్తే శిక్ష పడటం ఖాయమని సందేశాన్ని నేరగాళ్లలోకి బలంగా పంపించాలని పోలీసు అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రజా భద్రతకు భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనితీరు ఉండాలన్నారు. ఆ మేరకు పోలీసింగ్‌లో మార్పు కనిపించాల్సిందేనని స్పష్టం చేశారు. రాజకీయాల ముసుగులో అరాచకాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్దేశించారు. సచివాలయంలో బుధవారం ఆయన శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు, ప్రతిపక్షాలను, ప్రజల్ని అణచివేసేందుకు పోలీసులను ఉపయోగించుకుందని.. వార్షిక నిర్వహణ నిధులైనా ఇవ్వకుండా పోలీసు

వివరాలు 2లో..



# జన్వాడపై 'హైడ్రా'మా

- హైకోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లు
- కూల్చివేతలు ఆపాలంటూ పిటిషన్
- విచారణకు స్వీకరించిన న్యాయస్థానం
- తమ పరిధిలోకి రాదంటున్న రంగనాథ్
- 111 జీవో, నార్సింగ్ మున్సిపాలిటీ లిమిట్స్ అని క్లారిటీ

వివరాలు 2లో..



జన్వాడ ఫాంహౌస్ పై హైడ్రామా నెలకొంది. ప్రస్తుతం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఫాంహౌస్ లో నివాసం ఉంటున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడలో ఈ ఫాంహౌస్ ను 2014లో నిర్మించారని, 2019లో తాను యూ అండ్ డీ సంస్థ నుంచి కొనుగోలు చేశానని, ఎలాంటి అక్రమాలు జరగలేదని, హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయాలని చూస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకుడు ప్రదీప్ రెడ్డి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ ఈ పిటిషన్ ను విచారణకు


# అదానీ కంపెనీల్లో సెబీ చైర్మన్ పెట్టుబడులపై

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- మొదటి పేజి తరువాయి

నిదర్శనం అన్నారు. ఆదానీ కంపెనీలలో సెబీ చైర్మన్ మాదాబీ పురి పెట్టుబడులు పెట్టారన్న హిండెన్ బర్గ్ ఆరోపణలపై సమగ్ర విచారణ కోసం జేపీసీ వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం జేపీసీ వేయడానికి నిరాకరిస్తుందని, పార్లమెంటులోనూ వాదనలు వినడానికి మోడీ ప్రభుత్వం సుముఖత చూపటం లేదన్నారు. స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేయడం, ఆదానీ సంస్థలలో సెబీ చీఫ్ పెట్టుబడుల వ్యవహారంపై నెగ్గ తేర్చాలన్న డిమాండ్ పై రేపు (22న) దేశవ్యాప్తంగా అన్ని నగరాలలో ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిందన్నారు. ఈడీ కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించనున్నామన్నారు.

ప్రధాని మోడీ తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి ఆదానీ, అంబానీలతో ఏర్పడిన మిత్రుత్వంతో.. దేశంలోని ప్రధాన సంస్థలన్నీటినీ వారికి కట్టబెడుతున్నాడని విమర్శించారు. మొదట్లో మాట వినని సంస్థలపై ఐటీ , ఈడీ, సీబీఐ లతో దాడులు నిర్వహించడం.. ఆ తర్వాత బెదిరించి ఆదానీలకు దక్కేలా చూడడంలో మోడీ మార్క్ పాలన పనిచేస్తుందన్నారు. ఎన్డీటీవీపై సిబిఐ దాడులు నిర్వహించిందని.. ఆ తర్వాత కొన్నాళ్లకే అదే ఎన్డీటీవీ లో 64.7 శాతం షేర్లు ఆదానీ కంపెనీ సొంతమయ్యాయి అన్నారు. అంబుజా సిమెంట్ పై 2020 మార్చిలో దాడులు నిర్వహించగా.. అదే ఏడాది సెప్టెంబర్ లో అంబుజా సిమెంట్ ఆదానీ సొంతమైందన్నారు.జీవీకే సంస్థ నిర్వహిస్తున్న ముంబై



ఎయిర్పోర్టును.. ఈడీ దాడుల అనంతరం ఆదానీ సొంతం అయిందన్నారు. కృష్ణపట్నం పోర్టు అదే మాదిరిగా సొంతం చేసుకున్నారన్నారు.కుమార మంగళం బిర్లా నిర్వహిస్తున్న అల్ట్రాటెక్ సిమెంట్ కూడా ఆదానీ సొంతమైందని.. ఎస్బిఐ లో, ఎల్ఐసి లో ఆదానికి పెట్టుబడుల వెనుక మోడీ ప్రభుత్వం ఉందన్నారు. బొగ్గు గనులు , పవర్ ప్రాజెక్టులన్నీ దేశంలో ఆదానీ కంపెనీలే నిర్వహిస్తున్నాయన్నారు. బంగ్లాదేశ్ , శ్రీలంక లాంటి దేశాధినేతలతో మోడీ సమావేశమై.. ఆయా దేశాలలో పవర్ ప్రాజెక్టుల కాంట్రాక్టులు ఆదానీకి దక్కేలా పనిచేశాడన్నారు. దేశ భద్రతకు సంబంధించిన డ్రోన్ మ్యానుఫ్యాక్చరింగ్ కూడా ఆదానీ కంపెనీకే ఇవ్వడం.. వారి వ్యాపారం సామ్రాజ్య విస్తరణలో మోడీ సహకరిస్తున్న తీరుకు అద్దం పడుతుందన్నారు. నకిలీ కంపెనీలతో, బోగస్ షేర్ విలువలతో స్టాక్ మార్కెట్లను ఆదానీ ప్రభావితం చేస్తున్నాడని, విచారించాల్సిన సెబీ లాంటి సంస్థలను కూడా నిర్వీర్యం చేయడం మోడీకే సాధ్యమైంది అన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో నిరసనలు తెలియజేస్తుందని వివరించారు.

# వారివి వెర్రి కూతలు..

# మావి అభివృద్ధి బాటలు

ఖమ్మం రూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్షం, దానికి తోడైన మరో విపక్షం వెర్రి కూతలు కూస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. బుధవారం రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంపును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాదిగా హాజరైన నిరుద్యోగ అభ్యర్థులను, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రజలు మార్పు కోరుకుని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసుకోమని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 45 రోజుల్లోనే టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేశామని, పేపర్ లీకేజీలు లేకుండా నిరుద్యోగుల నమ్మకాన్ని పొందామని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని రూ.31వేల కోట్లతో అమలు చేస్తున్నామని తెలిపారు.

**నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంది..**

ఈ ప్రభుత్వానికి పేదలు, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోటీ పరీక్షలను రద్దు చేయించి నిరుద్యోగులను రెచ్చగొట్టాలని బీఆర్ఎస్ వారు, వారి తొత్తు పార్టీ చూస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు.

**జిల్లాలో త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ఏర్పాటు చేయిస్తా**

నిరుద్యోగుల భవితవ్యానికి భరోసా కల్పించేలా హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ను ప్రారంభించుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు మరో వంద మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని అన్నారు.త్వరలోనే జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.

**నిరుద్యోగులను తీర్చిదిద్దడంలో మెండెం కిరణ్ మేటి..**

2016 నుంచి రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ తనకు తెలుసని రాష్ట్ర రెవెన్యూ ముంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గతంలో నిరుద్యోగుల కోసం పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ను పెట్టగా.. కిరణ్ పర్యవేక్షణలో 300 మందికి ఉద్యోగాలు వచ్చేలా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం తిరిగి గ్రూప్ పరీక్షలు, ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ నిర్వహించబోతుండడం ఆనందంగా ఉందని తెలిపారు. అందరూ కష్టపడి చదివి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు నుంచి పేరు తీసుకురావాలని కోరారు.

మంత్రి పొంగులేటి సేవాభావం గ్రేట్: ఎంపీ రఘురాం రెడ్డి

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతుంటారని, అందరి బాగోగులు తెలుసుకుంటూ ప్రజా సేవ చేస్తారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యక్తి ఉండడం అరుదని కొనియాడారు. తన విజయంలో ఆయన పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఓ ఎంపీగా జిల్లాలోని నిరుద్యోగుల బాగుకు తప్పకుండా సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రొఫెసర్ చింతా గణేష్, జ్యోతి రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ ముండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భద్రకాళి, హారికా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేయాలంటే భయపడాలి

- మొదటి పేజి తరువాయి

విభాగాన్ని నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. 'గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిద్దాం. గంజాయి సాగును డ్రోన్ల ద్వారా గుర్తించి, ధ్వంసం చేయాలి. వినియోగాన్నీ కట్టడి చేయాలి. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వాహనాలకు ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలి' అని ఆదేశించారు. సమీక్షలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన నిర్ణయాలను హోం మంత్రి అనిత విలేకర్లకు వెల్లడించారు.

**అమరావతిలో అప్పా.. తుళ్లూరులో ఫోరెన్సిక్ వర్సిటీ**

అమరావతి పరిసర ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ (అప్పా) ఏర్పాటు చేస్తాం. దీని కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలి.

గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రాన్ని విశాఖపట్నంలోని జగన్నాథపురం వద్ద కాకుండా భోగాపురం విమానాశ్రయ సమీపంలోని స్థలంలో ఏర్పాటు చేయాలి.

గత ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో అర్ధంతరంగా నిలిపేసిన తుళ్లూరులోని రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టాలి. దీన్ని ఫోరెన్సిక్ యూనివర్సిటీగా తీర్చిదిద్దుదాం.

డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ప్రతి జిల్లాలోనూ ఓ సైబర్ నేరాల పోలీసుస్టేషన్ ఏర్పాటు చేస్తాం. సైబర్ నేరాలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేద్దాం. గతంలో తెదేపా హయాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలన్నీ పనిచేస్తున్నాయో లేదో చూడాలి. అదనంగా ఇంకా ఎక్కడ సీసీ కెమెరాలు పెట్టాలో గుర్తించి, పది రోజుల్లో ప్రతిపాదనలు ఇస్తే సమకూరుస్తాం.

**పోలీస్‌స్టేషన్లకు దర్యాప్తు ఖర్చులు**

పోలీస్‌స్టేషన్లకు దర్యాప్తు ఖర్చులు (ఇన్వెస్టిగేషన్ ఛార్జీలు) నిమిత్తం ప్రతి నెలా కొంత మొత్తం చెల్లించేవాళ్లం. వైకాపా ప్రభుత్వం వాటిని నిలిపేసింది. వాటిని పునరుద్ధరిస్తున్నాం.

వైకాపా హయాంలో పోలీస్‌శాఖకు ఒక్క వాహనమూ కొనలేదు. కొత్త వాహనాలు సమకూరుస్తాం. పోలీసు వాహనాలకు నెలకు ఇస్తున్న 150 లీటర్ల ఇంధనాన్ని 300 లీటర్లకు పెంచుతున్నాం.

నేరగాళ్ల వేలిముద్రల సాంకేతిక నిర్వహణ వ్యవస్థకు వైకాపా ప్రభుత్వం వార్షిక నిధులివ్వకపోవటంతో ఆ సర్వర్లు కాలిపోయాయి. దీనికోసం రూ.10 కోట్లు విడుదల చేస్తున్నాం.

పోలీసు బలగాల ఆధునికీకరణకు సంబంధించి వైకాపా ప్రభుత్వం.. రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవటంతో ఐదేళ్లుగా కేంద్రం నిధుల చెల్లింపు ఆపేసింది. రాష్ట్ర వాటా నిధులు రూ.61 కోట్లు వెంటనే మంజూరు చేస్తున్నాం.

**గత ప్రభుత్వ హయాంలో నేరాలు పెరిగాయి..**

2014-18తో పోలిస్తే 2019-23 మధ్య మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83 శాతం, పోక్సో నేరాలు 152.88 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం, గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం పెరిగాయని డీజీపీ ద్వారకా తిరుమలరావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పోలీసు శాఖలో డ్రోన్లు, బాడీవార్న్ కెమెరాలు, సీసీకెమెరాల నిర్వహణకు అవసరమైన రూ.30 కోట్లను గత ప్రభుత్వం ఇవ్వకపోవడంతో అందులో చాలావరకు మూలనపడ్డాయని చెప్పారు.

## అచ్యుతాపురం సెజ్ ఘటన..

## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

అనకాపల్లి: అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో భారీ పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందడంపై సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.50 వేలు అందించనున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్సెస్ ఫార్మా కంపెనీలో బుధవారం రియాక్టర్ పేలిన సంగతి తెలిసిందే. రియాక్టర్ పేలుడు ధాటికి కంపెనీ పైకప్పు కూలిపోవడంతో పాటు, అక్కడ పనిచేసే కార్మికులు 30 నుంచి 50 మీటర్ల దూరం ఎగిరి పడిపోయారు. సుమారు 60 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఓ మహిళా కార్మికురాలి శరీరం చెట్టుకొమ్మకు వేలాడి పేగులు బయటకు వచ్చేసి భయానకంగా కనిపించింది. మంటల్లో కాలిపోయి చనిపోయిన వారికంటే పైకప్పు కూలి శిథిలాల కింద చిక్కుకుని చనిపోయిన కార్మికులే ఎక్కువగా ఉన్నారు. కాలిపోయిన కార్మికుల మృతదేహాలు కొన్ని గుర్తుపట్టలేనంతగా మాడిపోయాయి. మిగిలిన కార్మికుల మృతదేహాలు పైకప్పు శిథిలాల కింద చిక్కుకున్నాయి. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది పొక్లెయిన్‌తో శిథిలాలను తొలగించి మృతదేహాలను గుర్తించారు.

## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం

## భూ సేకరణ ప్రారంభించండి

- మొదటి పేజి తరువాయి

వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి, మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి–, ఆమన్‌గల్, –షాద్ నగర్, –చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్?లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి... సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్?ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

## జన్వాడపై 'హైడ్రా'మా

- మొదటి పేజి తరువాయి

స్వీకరిం చింది. చెరువునకు 30 మీటర్ల దూరంలో నిర్మాణం చేపట్టామని, ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొన్నారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఫాం హౌస్ కు కూల్చివేతలు చేపడుతోందని, తమ ఫాంహౌస్ కు రక్షణ కల్పించాలని కోరారు.

**హైడ్రా దూకుడు**

చెరువులు, నాలాల్లో కబ్జాలపై కొరడా ఝుళిపిస్తున్న హైడ్రా ఇప్పటి వరకు గండిపేట చెరువు పరిధిలో 40 అక్రమ కట్టడాలను కూల్చివేసింది. మొయినాబాద్ లో ఏడు, చందానగర్ పరిధిలో మూడు అక్రమ కట్టడాలని కూల్చివేసింది. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. చాలా మంది తాము నిబంధనలు అతిక్రమించామా..? అని ఒక సారి క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. మరికొందరు కావాల్సిన అనుమతి పత్రాలు వెతుక్కుని రెడీగా పెట్టుకుంటున్నారు. ఏది ఏమైనా హైడ్రా కొరడా ఝుళిపిస్తుండటంతో అక్రమార్కుల వెన్నులో వణుకు మొదలైంది.

**మా పరిధిలోకే రాదు: రంగనాథ్**

జన్వాడపై దాఖలైన పిటిషన్ తమ పరిధిలోకి రాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెబుతున్నారు జన్వాడ ఫాంహౌస్ నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో ఉందని అన్నారు. అది 111 జీవో పరిధిలోకి వస్తుందని, దానికి హైడ్రాకు సంబంధం లేదని అన్నారు. ఇప్పటి వరకు జ న్వాడ ఫాంహౌస్ కు తమ అధికారులు వెళ్లలేదని, ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైడ్రా చేపడుతున్న వరుస కూల్చివేతలకు భయపడే హైకోర్టును ఆశ్రయించినట్టుగా భావిస్తున్నామని చెప్పారు.

## జన్వాడ ఫాంహౌస్ బఫర్ జోన్ లో

## ఉంటే దగ్గరుండి కూలగొట్టిస్తా

- మొదటి పేజి తరువాయి

మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫామ్ హౌస్ లు ఉన్నాయి.. సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ ఎక్కడుందో కూడా నేను చూపిస్తా. పెద్ద పెద్ద కాంగ్రెస్ నేతలకు ఫామ్ హౌస్ లు ఉన్నాయి..నాకు లేదు. పొంగులేటి ఫామ్ హౌస్ ఎఫ్ టీఎల్ పరిధిలో ఎలా ఉంది? పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ఇప్పటికీ అక్కడే ఉన్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎఫ్ టీఎల్ పరిధిలో ఫామ్ హౌస్ ఎలా కట్టారు. మంత్రుల ఫామ్ హౌస్ లతోనే కూల్చివేతలు ప్రారంభించాలని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బజారు భాష మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్. తాము భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదు. భారత రైతు సమితి కూడా అని చెప్పారు. దీనికి నిరసనగా తెలంగాణ తల్లికి పాలాభిషేకాలు చేస్తామన్నారు. రైతురుణమాఫీ ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు . సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో కూడా పూర్తిగా రుణమాఫీ కాలేదన్నారు కేటీఆర్.

**పాలన గాలికొదిలేసి రాజకీయాలు**

కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేకపోవడం శోచనీయమని అన్నారు. 'డెంగ్యూ జ్వరాల బారినపడి 24 గంటల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. భుత్వ నిర్లక్ష్యం, రాష్ట్ర ప్రజలకు శాపంగా మారుతున్నది. ఇలాంటి పరిస్థితులు వస్తాయని ముందే ప్రభుత్వాన్ని హెచ్చరించాం. కానీ ప్రభుత్వం మా సూచనలను పెడచెవినపెట్టింది. సకాలంలో చర్యలు తీసుకొని ఉంటే విష జ్వరాలు ఇంతగా విజృంభించేవి కావు. ఏటా వానాకాలం ప్రారంభంలోనే పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. ముఖ్యమంత్రి, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో ఒక్కనాడు కూడా సమీక్ష నిర్వహించలేదు. మల నివారణకు గ్రామాలు, పట్టణాల్లో స్పెషల్ డ్రైవ్ లు చేపట్టలేదు. ఆస్పత్రుల్లో బెడ్లు దొరకని పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు' అని హరీశ్ రావు ట్వీట్?చేశారు.

# చేగుంట మొక్క రాజ్ పేట రోడ్డు భరత్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కు బదులు నీలోతో కలసిన పెట్రోల్ నిలదీసిన వినియోదారులు ,




సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 22 రిపోర్టర్ కొండి శ్రీనివాస్ : చేగుంట మండల్ పరిదిలోని మక్కారాజుపేట్ రోడ్డులో గజ్వేల్ వెళ్లే రహదారిపై ఉన్న శ్రీ సాయి ఫీలింగ్ స్టేషన్, భరత్ పెట్రోల్ బంక్ లో నిన్న 21.08.2024 నాడు .కురిసిన భారీ వర్షానికి ,పెట్రోల్ బంక్ ట్యాంకులలో భారీ మొత్తం నీళ్లు చేరాహి అది గమనించని యజమాన్యం నేడు ఉదయం నుండి గజ్వేల్ పోయే బైక్ వినియోగదారులు . అలాగే పోయడం వల్ల 50 బైకులన్నీ కొద్ది దూరం లో ఆగిపోవడం తో అనుమానం వచ్చి చూడగా పెట్రోల్ కు బదులు నీళ్లు వచ్చాహి అని గ్రహించి యజమాన్యాన్ని నిలదీయగా సిబ్బంది చేసిన పొరపాటు వల్ల జరిగిందన్నారు, చికోడు మహేష్, మరియు ప్రజలు మాట్లాడుతూ ఇప్పటికైనా ఈ బంకుపై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం జరగాలని వారు అధికారులను కోరారు

# మెదక్ ఎంపీ ఎమ్మెల్యేగా మారిండు, దుబ్బాక ఎమ్మెల్యే ఎంపీగా మారిండు కానీ ఇద్దరి వలన దుబ్బాక అభివృద్ధి మారలే



సీ కే న్యూస్ చేగుంట. ఆగస్టు 22 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో సాధ్యం

అక్బర్ పేట భూంపల్లి మండలంలోని పలు గ్రామాలలో తాగునీటి సమస్య కొరకు ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 8 బోర్లు మంజూరు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు

దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

అక్బర్ పేట భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా బోరు వేయడానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బొప్పాపూర్, ఏనగుర్తి, చౌదర్పల్లి, భూంపల్లి, చిట్టాపూర్, చిన్న నిజంపేట, తాళ్లపల్లి గ్రామాలలో తాగునీటి సమస్య ఉందని తెలుపగానే స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా 8 బోర్లకు మంజూరు ఇచ్చినందుకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి అక్బర్ పేట భూంపల్లి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 8 బోర్లలో నీళ్లు రావడం చాలా సంతోషకర విషయం అని తెలిపారు. గతంలో ఎంపీగా పనిచేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి నేడు ఎమ్మెల్యేగా మారిండు, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన రఘునందన్ రావు ఎంపీగా మారిండు కానీ దుబ్బాక అభివృద్ధి మారలేదని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. దుబ్బాక అభివృద్ధి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో సాధ్యమైతుందని తెలిపారు. దుబ్బాక అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని తెలిపారు.దుబ్బాక అభివృద్ధి కోసం కంకణ బద్దుడై పనిచేస్తున్న నాయకుడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని తెలియజేశారు. రానున్న రోజుల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాకను అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ టెలికాం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి ముదిరాజ్, గోపరి రమేష్, గోపరి రాజయ్య, వేల్పుల కనకరాజు, పెద్దరాజు మల్లయ్య, గోపరి దయాకర్, గోపరి సుధాకర్, గోపరి రాజయ్య, గోపరి చంద్రయ్య, వేల్పుల నాగరాజ్, చింతల రాజగోపాల్, గోషిక రాములు, అందోల్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీస్టెల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21, ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1న రెండు రోజుల పాటు హైదరాబాదు లోని బాలానగర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి 10 మంది ఎంపికైనట్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మాస్టర్స్ విభాగంలో, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకట కృష్ణాజి ( సుధా జ్యువెలర్స్ అధినేత ), కోమండ్ల వేణు, పి.రామకృష్ణ, ఇండ్ల శ్రీనివాసరావు, గాలి రామ్మోహన్రావు( నేషనల్ గోల్డ్ మెడలిస్ట్). జూనియర్స్ విభాగంలో, నిశాంత్,భాను, మోతుకూరి పవన్,రవి వర్మ. మహిళల విభాగంలో, మామిడి భూమిక ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ పోటీలలో గెలుపొందిన క్రీడా కారులను అక్టోబర్ నెలలో 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులను, పట్టణ ప్రముఖులు మరియు,పలు క్రీడా సంఘాలు,రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి టీం సభ్యులు,రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు వి మల్లేష్, జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సెక్రటరీ మరియు కోచ్ జివిరామి రెడ్డి, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవ రెడ్డి, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించారు.

# 'ఇంతి'ంతై భద్రకాళి...!

- సాధారణ కార్యకర్త నుంచి మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్థాయికి ...!
- పొంగులేటి విధేయురాలిగా మద్దులపల్లి మార్కెట్ కమిటీలో చోటు దక్కనుందని ప్రచారం






సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ : ఆమెకు చిన్నప్పటి నుంచే రాజకీయాలపై మక్కువ ఎక్కువ.... రాజకీయాల్లో రాణించాలనే తపనతో ఇరవై ఏళ్ల క్రితమే ప్రత్యక్ష రాజకీయాల్లో కార్యకర్తగా అడుగుపెట్టింది. సర్పంచ్ గా పోటీ చేసి పరాభవం పొందినప్పటికీ వెనకడుగువేయకుండా ఆమె ఉంటున్న గ్రామంలో ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందడంలో కీలక పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతుంది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో రైతు సమన్వయ కమిటీలో చోటు దక్కించుకుంది. అనివార్యకారణాల రీత్యా తన అభిమాన నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ గూటికి రావడంతో ఆమె కూడా ఆ పార్టీకి తన పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంది. ఆమె ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెందిన కర్లపూడి భద్రకాళి.

**- సాధారణ కార్యకర్త స్థాయి నుంచి....!**

సాధారణ కార్యకర్తగా రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆమె ఇప్పుడు పాలేరు నియోజకవర్గంలో కీలకమైన మద్దులపల్లి మార్కెట్ కమిటీలో చోటు దక్కించుకునే స్థాయికి ఎదిగింది. గత పదేళ్లుగా పొంగులేటి అడుగుజాడల్లో నడుస్తూ అతనికి విధేయురాలిగా ఉంటూ వస్తుంది. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో తన గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ వచ్చేలా కృషి చేయడమే కాకుండా పొంగులేటి కుటుంబ సభ్యులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ గెలుపును కోరుతూ ప్రచారం చేసింది. వీటన్నింటిని గుర్తించిన మంత్రి రెండు మూడు రోజుల్లో ప్రకటించనున్న మార్కెట్ కమిటీల్లో మహిళా కోటాలో డైరెక్టర్ గా భద్రకాళికి చోటు కల్పించాలని నిర్ణయించినట్లు ప్రచారం సాగుతుంది. పొంగులేటి శీనన్నను నమ్ముకున్న వారికి గౌరవంతో పాటు ఉన్నత పదవులు దక్కుతాయని భద్రకాళి చెబుతుంది. పదవి వచ్చినా రాకున్నా తన పయనం పొంగులేటి శీనన్నతోనే సాగుతుందని స్పష్టం చేసింది.

# విద్యార్థులకు కావలసిన జ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులే.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),ఆగస్టు 21,విద్యార్థులకు కావలసిన జ్ఞానాన్ని అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేసి వారికి మంచి భవిష్యత్తును అందించడం లో ఉపాధ్యాయులకు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

జిల్లాలో ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల కు రెండు రోజుల పాటు కొత్తగూడెం లోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో నిర్వహించనున్న శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ...ముందుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ, ఇప్పటి వరకు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన సామర్థ్యాలు అందించడంలో విశేష కృషి చేశారని ప్రస్తుతం పదోన్నతి ద్వారా ఉన్నత పాఠశాలకు వెళ్లడం వల్ల అక్కడ పరిస్థితులు, పిల్లలు, బోధన విధానాలు, పరీక్ష విధానాలు వేరుగా ఉంటాయి కాబట్టి ఈ శిక్షణ ఎంత ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు పరచడం ద్వారా మంచి భవిష్యత్తు తరాలని తయారు చేయాలని, కేవలం ఈ శిక్షణ లోనే కాకుండా సీనియర్ ఉపాధ్యాయుల నుండి నిరంతరం విషయాల ను తెలుసుకొని నాణ్యమైన బోధన్ అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి మాట్లాడుతూ జిల్లాలో 680 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పదోన్నతి పండగ మొదటి విడతలో 130 మంది ఇంగ్లీష్ ఫిజిక్స్ మరియు సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ అందిస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకొని సందేహాలు అన్నిటిని నివృత్తి చేసుకొని పాఠశాలలో నాణ్యమైన బోధన అందించాలని నూతన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమానికి శిక్షణా సమన్వయకర్తగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్ వ్యవహరించగా, జిల్లాలో పై సబ్జెక్టులలో పదోన్నతి పొందిన 130 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 15 మంది డిఆర్పీలు పాల్గొన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి.

- కోరుతూ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు వినతి పత్రం అందజేసిన న్యూడెమోక్రసీ బృందం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 21,రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని, ఆరు గ్యారంటీల అమలకు పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ పది సంవత్సరాలు టిఆర్ఎస్ దొరల పాలన చేసిందని ఏ ఒక్కరిని పట్టించుకోలేదని మార్పు రావాలని నేర్పంతో ఈ రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చూసి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఈనాడు వాడు దాటినాక ఓడ మల్లయ్య లాగ వ్యవహరిస్తున్నాడని ఆయన అన్నారు. మీ జిల్లాలో 57,000 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అందులో రెండు లక్షల వారు 11,000 మంది మాత్రమే ఉన్నారని ఇంకా వేలాది మంది రైతులు ఉన్నారని వారికి రేషన్ కార్డు ఆధార్ కార్డు పహాని నకాలని అనేక కథలు చెబుతున్నారని వారన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు ఇచ్చింది లేదు ఈ ప్రభుత్వం వచ్చినంక కూడా ఇచ్చింది లేదని ఇప్పుడు రేషన్ కార్డుతో ఆంక్షలు పెట్టడం అంటే దీని ఉద్దేశం ఏంటని ఆయన అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలని అమలు చేయాలని ప్రతి ఒక్కరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా బ్యాంకు మేనేజర్ లతో మాట్లాడి తక్షణమే రుణమాఫీ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐటీఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం మండల నాయకులు గొంది ముయ్యన్న పిడిఎస్యు మండల నాయకులు ఇర్పా రాజేష్ సురేష్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల పని వేళలు సవరించాలి.



**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు డిమాండ్.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 21,భద్రాచలం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా స్థానిక మైనారిటీ గురుకులం పాఠశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎన్. మాధురి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు మాట్లాడుతూ గురుకులాల్లో అమలవుతున్న పని వేళలు శాస్త్రీయంగా లేవని విద్యార్థులను మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురి చేసే విధంగా ఉన్నాయని తెలిపారు. గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల కు 12 నెలల వేతనం చెల్లించాలని , గురుకులాలకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, ప్రతి పాఠశాలకు కేర్ టేకర్ను నియమించాలని, గురుకుల ఉపాధ్యాయులందరి కీ 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, ఖమ్మం జిల్లా మైనారిటీ విభాగం జిల్లా బాధ్యులు దామోదర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు ఈ. జీవన్, జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు ఎం రమేష్, సహాధ్యక్షులు ఎస్ ఆశాలత , యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్ గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోల్కతా వైద్య విద్యార్థి అత్యాచార హత్య ఘటనపై పలమనేర్ బార్ అసోసియేషన్ నిరసన




పలమనేరు నియోజకవర్గం ఆగస్టు 21 సి కె న్యూస్

కోల్కత్తా వైద్య విద్యార్థి అత్యాచార హత్య ఘటనపై, పలమనేర్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పలమనేరు ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బందికి, సంఘీభావం తెలియజేయడం జరిగింది.

ఈ నిరసన కార్యక్రమంలో పలమనేర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె లక్ష్మీపతి మాట్లాడుతూ.... కోల్కత్తా వైద్య విద్యార్థి ఘటన అత్యంత దారుణమని, నిందితులకు కఠిన శిక్ష పడాలని, అదే సమయంలో వైద్యులకు, తగు రక్షణ కల్పించాలని, వైద్య విద్యార్థి హత్య కేసు పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయలేదని, హత్య జరిగిన కొన్ని రోజుల తర్వాత వరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడం ఏంటని, ఈ విషయంపై సుప్రీంకోర్టు వారు సుమోటోగా కేసు విచారణకు తీసుకున్నారు అని, ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒక కానిస్టేబుల్ ను నియమించాలని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

వైస్ ప్రెసిడెంట్ పి పరమశివప్ప మాట్లాడుతూ... అత్యాచార ఘటన అత్యంత పాశవికమని,ఎన్ని కోట్లు ఉన్నా, ఆరోగ్యాన్ని మించిన మహాభాగ్యం మరొకటి లేదని,అటువంటి ఆరోగ్యాన్ని ప్రసాదించే డాక్టర్లు దేవుళ్ళతో సమానమని, అటువంటి పరమ పవిత్రమైన వైద్య వృత్తిలోఉన్న వైద్యురాలను, అత్యంత కిరాతనంగా చంపడం దారుణమని, మీడియాఇటువంటి విషయాలను హైలెట్ చేయాలని, మీడియా బాధ్యత ఎంతో ఉందని, ప్రతిచిన్న విషయం మీడియా ద్వారానే,ప్రతి ఒక్కరికి తెలుస్తుంది అని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

లాయర్ ఎల్ భాస్కర్ మాట్లాడుతూ.... ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా, కఠిన చట్టాలు తేవాల్సిన అవసరం ఉందని, ఒక వైద్య విభాగమే కాక, అన్ని రకాల సంఘాలు ఈ విషయంపై తమ నిరసనను తెలియజేశారని, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక సాధారణకార్యకర్తలా రోడ్డుపైకి వచ్చి ధర్నా చేయడం ఏంటని, ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై ఎన్ని పనులుఉన్నా పక్కన పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు.

లాయర్ బర్కత్ మాట్లాడుతూ.... భారతదేశం ప్రపంచ దేశాల్లో ఒక గౌరవ స్థానం కలిగి ఉందని, ఇంత పవిత్ర పుణ్య దేశంలో ఇటువంటి ఘోరమైనటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని, ఆడపిల్లలను ఇక చదువులకు పంపాలంటే భద్రత ఏముందని, నిందితునికి కఠిన శిక్ష పడే విధంగా, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చట్టాలు, కఠిన శిక్షలు రావాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.

ఆసుపత్రి సూపరిండెంట్ మమతారాణి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా అత్యాచార హత్యకు గురికాబడిన వైద్య విద్యార్థి అయిన మౌమిత దేబ్నాథ్ కు సంఘీభావంగా అన్ని వర్గాల ప్రజలు బాసటగానిలవడం వైద్య వృత్తికి గౌరవం ఇచ్చినట్లని, ప్రతి ఏరియా హాస్పిటల్ లో ఒక పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు

ఈ కార్యక్రమంలో లాయర్లు కె లక్ష్మీపతి, భాస్కర్, బర్కత్, లోకేష్, బార్ అసోసియేషన్ సంబంధించిన మిగతా లాయర్లు .....డాక్టర్లు మమతారాణి, యుగంధర్ తక్కిన డాక్టర్లు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని అధికారులు 11 దాటితే కానీ కార్యాలయనకి రాని వైనం

సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు 21:సమయపాలన పాటించని వేములపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు ప్రతిరోజు ఉ11:30 నిమిషాల తర్వాత విధులకు హాజరవుతున్నట్లు కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఆరోపిస్తున్నారు. మనం ఎంతగానో గౌరవించే పంద్రాగస్టు నాడు జాతీయ జెండా ఎగరవేసే సమయానికి ఎంపీడీవో రాకపోవడంతో మండల అభివృద్ధి ప్రత్యేక అధికారి జాతీయ జెండాని ఎగరవేశారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన మండల అభివృద్ధి అధికారి పై డిప్యూటీ సీఈఓ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎంపీడీవో సమయాపాలన పాటించకపోవడంతో మండలంలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి.మండల అభివృద్ధి అధికారి సమయానికి విధులకు హాజరు కాకపోవడంతో ఈ విషయాన్ని గ్రహించిన కిందిస్థాయి అధికారులు సైతం ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నట్లు మండలం వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. 11 గంటలు దాటిన ఎంపీడీవో, టైపిస్టు, కింది స్థాయి అధికారులు, కార్యాలయానికి రావడం లేదని వివిధ పనుల మీద వచ్చిన ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎంపీడీవో కార్యాలయానికి గృహజ్యోతి, ఆసరా పింఛన్లు, గ్యాస్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాల సమస్యలపై మండలంలోని ప్రజలు ప్రతిరోజు వస్తుంటారు. అయితే ఇందులోను సైతం గృహ జ్యోతి సబ్సిడీ గ్యాస్ వీటికి




సంబంధించి ఆ బాధ్యతలను ఎవరికి అప్పగించారో ఎవరికి తెలియదు ఒకరి దగ్గరికి వెళ్తే మరొకరి దగ్గరికి వెళ్ళమంటూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి విధులకు హాజరుకాని , పంద్రాగస్టుకు సైతం సమయానికి చేరుకొని అధికారులపై ఉన్నత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే. కార్యాలయం సిబ్బందిని అధికారుల గురించి వివరాలు అడిగిన సరైన సమాధానం ఇవ్వడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఉపాధి హామీ కార్యాలయానికి పలు సమస్యలపై ప్రతిరోజు ఉపాధి హామీ కూలీలు వస్తున్నారు. కార్యాలయానికి రాగానే సి ఓ కుర్చీ ఖాళీగా కనిపిస్తుండడంతో అక్కడ ఉన్న వారిని అడిగిన సరైన సమాధానం చెప్పకపోవడంతో ప్రతిరోజు వెన్ను దీరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. అధికారులు సమయానికి రాక సరైన సమాధానం చెప్పేవారు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బైక్ ని లారీ ఢీకొనడంతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు 21:వేములపల్లి మండల పరిధిలోని సూర్యాపేట- భీమారం రోడ్డుపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే సూర్యాపేట జిల్లా కొత్తపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందినటువంటి జలగం రాములు తండ్రి గోపయ్య అను ఇతను సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గ(బ్యాచ్ నెం.1998,హెచ్ సీ నెం.3574) పనిచేస్తున్నాడు,తన సొంత పనుల నిమిత్తం మిర్యాలగూడకు వచ్చి తిరిగి సూర్యాపేటకు బైక్ పై వెళుతున్న క్రమంలో యూరియా లోడుతో వస్తున్న లారీ వెనుకనుండి వేగంగా వచ్చి (టీఎస్29వీ4989)ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.వెంటనే విషయం తెలుసుకున్న వేములపల్లి ఎస్సై దాచేపల్లి విజయకుమార్ అక్కడకు చేరుకొని పంచనామ నిర్వహించి బాడీని పోస్టుమార్టం నిమ్మిత్తము మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది

## మహిళా మావోయిస్టు హత్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 21, చర్ల సరిహద్దు చెన్నాపురం అటవీ ప్రాంతంలో ఒక మహిళా మావోయిస్టును నక్సల్స్ హతమార్చిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మావోయిస్టు ఉద్యమంలో కొనసాగుతూనే పోలీసులకు సమాచారం ఇస్తుందనే నెపంతో పోలీసుల కోవర్టు కుట్రలో భాగమై విప్లవ ద్రోహిగా మారినందుకే నీలో (రాధ)ను హత మార్చామని ఆంధ్ర, ఒడిస్సా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ ఒక లేఖలో పేర్కొన్నారు.

## యాదాద్రి దర్శించుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ ఆగస్టు 21: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ని.బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే కే.శంకరయ్య కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక ప్రజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో స్వాగతం తెలిపి. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనాలు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు. సిబ్బంది. అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో భారత్ బంద్.




- ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సత్తుపల్లి మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో భారత్ బంద్ ప్రశాంతంగా జరిగింది.

మాలల ఆత్మ అభిమానాన్ని కాపాడుతూ, మాలలు కోల్పోతున్న హక్కులను కాపాడేందుకు జాతీయ నాయకులు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నారని జాతీయ నాయకులు మేకతోటి కాంతయ్య అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యా వ్యవస్థలతో పాటు వ్యాపార వాణిజ్య సంస్థలో భారతమాతకు సహకరించాయి ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆగస్టు 1న సెవెన్ మెంబర్స్ డివిజన్ బేంచెస్ జడ్జెస్ చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఇచ్చిన తీర్పు కొన్ని లక్షల కోట్ల మంది రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, వైద్యం అన్ని వనరులు, రిజర్వేషన్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.

ఆర్థిక పరిస్థితులు రూ.10 లక్షలకు మించి కూడా ఆర్థిక స్థాయి ఎవరికీ లేదని, అయినప్పటికీ కూడా వాళ్ళని క్రిమిలేయర్లుగా ప్రకటించడం అంటే ఆది ఆత్మహత్యా సాదృశ్యమే అన్నారు. న్యాయవ్యవస్థ పేద, మధ్య తరగతి పేదల ఆత్మాభిమాని కాపాడేవిగా ఉండాలని, కానీ మా ఐక్యతను పెంపొందించే విధంగా తీర్పులు ఉండాలని కోరారు. మా ఆత్మాభిమానం దెబ్బతీసి ఉన్నటువంటి హక్కులను హరించి వేయడానికి ఇచ్చిన తీర్పు న్యాయబద్ధం కాదన్నారు. ఖచ్చితంగా సుప్రీంకోర్టు తీర్పును రివ్యూ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆలోచనా విధానంతో నడుస్తున్న మేమంతా భారత్ బంద్ ను సంపూర్ణంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థలు, విశ్వవిద్యాలయాలు, కార్మిక వ్యవస్థ, ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, పేద మధ్యతరగతి ప్రజలు అందరూ మాలలకు సహకరించాలని కోరారు. ఆత్మ అభిమానం దెబ్బతీసే సుప్రీంకోర్టు తీర్పును రివ్యూ చేయాల్సిందిగా ప్రతి ఒక్కరు కూడా ముక్తకంఠంతో నినాదిస్తున్నారన్నారు. మా న్యాయమైన కోరికలను మన్నించి ఖచ్చితంగా రివ్యూ చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ అంశాన్ని పూర్తిగా వెనక్కి తీసుకోవాలని, సుప్రీంకోర్టు 2004లో ఇచ్చిన తీర్పును ఐదుగురు జడ్జిలు ధర్మశానంతో వర్గీకరణ జరగడానికి వీలులేదని చెప్పగా, ఈరోజు ఏడుగురు ధర్మాసనంతో వర్గీకరణ జరుగుతుందని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఆరోజు సుప్రీంకోర్టు తీర్పును ఎంతమందో వ్యతిరేకించారని, సుప్రీంకోర్టును తాము గౌరవిస్తున్నామని పునర్ ఆలోచన చేయాలని కోరారు. ఆర్టికల్ 341 ప్రకారంగా భారత రాజ్యాంగంలో ఎక్కడా వర్గీకరణ చేయాలని చెప్పలేదని, అటువంటిది ఈరోజు వర్గీకరణ జరుగుతుందనే అంశాన్ని ముందుకు తీసుకువచ్చి అన్నదమ్ముల్లా ఉన్న మాల మాదిగలను విడదీసి విభజించి పాలించే రాజకీయ పాలకులకు సరైన బుద్ధి, జ్ఞానం చెప్పాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కరిపెడ సుదర్శనం, సుఖ భోగి రాము, బల్లెం చిరంజీవి, సిహెచ్ ప్రభాకర్, జంగం కిరణ్, వేము మోహన్ రావు, దానయ్య, కామా శ్యాంసన్, వసంత్, శంకర్, రాజ్ కుమార్, వెంకటరత్నం, నాగేంద్రబాబు, పిల్లి సురేష్, డీపీ.రావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు, వరదల దృష్ట్యా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి







- జిల్లా కలక్టరు హనుమంత్ కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 21:వర్షాలు, వరదల దృష్ట్యా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు ఆయన సంగెం భీమలింగంకత్వ బ్రిడ్జి వద్ద మూసీ నది వరదను పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వరద ప్రవాహం అధికంగా వున్నప్పుడు బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేసి బారికేడింగ్ ఏర్పాటుతో 24 గంటల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, కల్వర్టులు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రత్యేకంగా హెచ్చరిక బోర్డులు, బారికేడింగ్ భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.వెంట తహశీలుదారు పి.శ్రీనివాసరెడ్డి, పంచాయితీ సెక్రటరీలు, నీటిపారుదల శాఖ అధికారు ఉన్నారు.

## భద్రాచలంలోనీ పవిత్ర గోదావరి నదిలో రామకోటి పుస్తకాల నిమజ్జనం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారిపై ఉన్న భక్తితో రాసి సమర్పించిన శ్రీ రామకోటి పుస్తకాల నిమజ్జన కార్యక్రమం. రెండు లారీల నిండా రామకోటి పుస్తకాలను లోడ్ చేసి రామకోటి పుస్తకాలకు పూజలు చేసి, కోలాట నృత్యాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ రామరథంతో పాటు రామకోటి పుస్తకాలను పవిత్ర గోదావరి నది వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేయనున్న అర్చకులు ఆలయ అధికారులు.

## సీనియర్ సిటిజన్స్ శేష జీవితాన్ని ఆహ్లాదంగ గడపాలి.

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21, సిటిజన్స్ వారి యొక్క శేష జీవితాన్ని ఆహ్లాదకరంగ గడపాలని అందుకు ఒంటరితనాన్ని జయించాలని తద్వారా మానసికంగ దృఢంగ ఉంటారని న్యాయ మూర్తి అన్నారు. బుధవారం ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగ రామ్ నగర్ కొత్తగూడెంలో ఉన్న పెన్షనర్ భవన్ లొ ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. వృద్ధాప్యం శాపం కాదని వృద్ధులు తమ జ్ఞానం మరియు అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వృద్ధ తల్లి దండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులు పైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం ఆర్డీవో కోర్టులో దరఖాస్తును ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు మరియు ఆత్మీయత అని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, పెన్షనర్స్ భవన్, చుంచుపల్లి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపన్న, సురేష్, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, అసిస్టెంట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై సమీక్షా సమావేశం .

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు,తల్లాడ మండలాల తహసీల్దార్ , సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల అగ్రికల్చర్ అధికారులు తో కలిసి రైతు రుణమాఫీ , ధరణి గురించి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే అధికారులతో సత్తుపల్లి నియోజకవర్గం లోని ప్రతి రైతుల రుణమాఫీ వివరాలు తెలుసుకొని, లబ్ధిదారులు ఖాతాల్లో మూడు విడతులు గా ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి అమలు పరిచిన రుణమాఫీ ఖాతా వివరాలు తెలుసుకొని,ప్రజల్లో రుణమాఫీ పై ఉన్న నివృత్తి ని తొలగించి రైతులకు సరైన పూర్తి సమాచారం అందించాలి అని అధికారులకు తెలియజేసినారు .రైతులకు బ్యాంక్ ఉద్యోగులు ద్వారా ,అగ్రికల్చర్ అధికారులు ద్వారా పూర్తి సమాచారం అందించాలి అని , సత్తుపల్లి నియోజకవర్గం తహసీల్దార్ లతో నియోజకవర్గం లోని భూ సమస్యలు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి,పెనుబల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్పా రెడ్డి, కల్లూరు, పెనుబల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నిరజా ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ రాజీబోయిన కోటేశ్వరరావు , 5 మండలాల తహసీల్దార్ లు, 5 మండలాల అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు కొల్లాపూర్ లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా

- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా
- ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ సర్కార్
- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ కొల్లాపూర్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్

సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:

కొల్లాపూర్ నియోజక వర్గంలో తెలంగాణ రైతాంగానికి ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా “రెండు లక్షల రుణమాఫీ” చేస్తా అని చెప్పి, మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పని తీరుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు కొల్లాపూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించబడుతుంది కావున ఇట్టి ధర్నా కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గ రైతులు బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు



# సెంట్రల్ కిచెన్ విధానం రద్దు చెయ్యాలి.

- ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్ డిమాండ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,** కలెక్టరేట్ సెంట్రలైస్ కిచెన్ విధానం రద్దు చెయ్యాలి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు బుదవారం మధ్యన బోజన కార్మికుల సమస్య ల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా లో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ విద్యార్థి తరగతి తొ సంబంధం లేకుండా మెనూ చార్జీలు 25 రూపాయలు ఇవ్వాలని 23 సంవత్సరా లుగా పని చేస్తున్న కార్మికుల ను వివిధ కారణాలతో తొలగించ కుండా ప్రత్యేక జీవో విడుదల చెయ్యాలని కోడిగుడ్డు నిత్యావసర వస్తువులు ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు 10 వెలకు పెంచాలని హరే రామ హరే క్రిష్ణ ఫౌండేషన్ కు మధ్యన బోజన పథకం అప్పచెప్పి ఆలోచన విరమించు కోవాలని రాష్ట వ్యాప్తంగా ఉన్న 54200 మంది వంట కార్మికులకు పని భద్రత కల్పించాలని ఆయన కోరారు అనంతరం జిల్లా విద్యా శాఖ అధికారి వేంకటేశ్వర చారికి సమస్యలతో కుడిన వినతి పత్రం అందేశారు ఈ ధర్నా లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లి ఖార్జున్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పుష్పవతి కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి నాయకులూ ప్రభావతి మంగా రమాదేవి బుజ్జమ్మ పద్మా శ్రీదేవి కాంతమ్మ చిలకమ్మా జ్యోతి అరుణ జుబేదా కుమారి విజయ రమణ లక్ష్మీ లలిత అరుణ మమత సమ్మక్క వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక వ్యక్తుల వైఖరితో ఆగమాగం ఐతున్న హరిజనవాడ పాఠశాల



**సికే న్యూస్ వేములపల్లి ఆగస్టు 21:** కొంతమంది అసాంఘిక వ్యక్తులు చేసే కార్యకలాపాలతో వేములపల్లి మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఆగమాగం ఐతుంది చిన్న పిల్లలు చదువుకునే పాఠశాలలో రాత్రి అయితే చాలు కొంతమంది వ్యక్తులు స్కూల్ ఆవరణలో మందు,బీర్లు మరియు మత్తు పదార్థాలు తెచ్చుకుని తాగి తిని పిల్లలు చదువుకునే ప్రాంతంలో మల ముత్రాలు ప్రోయడం,వాంతులు చేసుకోవడం తదనంతరం కాళీ బాటిల్లు పగుల గొట్టడంతో ఉదయాన్నే ఊడ్చుడానికి వెళ్లే స్వీపర్ చాలా ఇబ్బందులకు లోనైతున్నాను
అని అంటున్నారు,అదే కాకుండా పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపడుతున్నటువంటి అభివృద్ధి పనులలో భాగంగా మంచినీటి సౌకర్యార్థం కోసం ఏర్పాటుచేసిన నీటి పైపులను సైతం దొంగిలించడానికి
ప్రయత్నించడం జరిగిందని
ది.20/08/2024 రోజున స్కూలుకి ఏర్పాటు చేసినటువంటి గేటును విరుగగోట్టి ద్రోంగిలించడానికి ప్రయత్నించారు దీనితో భయభ్రాంతులకు గురి అయిన మహిళ ఉపాధ్యాయునులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.దీనితోనైనా పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి అట్టి వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని
అందులో తమ పిల్లలను చదువుపిస్తున్నటువంటి తల్లిదండ్రులు కోరుతున్నారు

# మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇద్దరికీ రక్తదానం.

- 41 వ సారి ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన ట్రస్ట్ సభ్యులు వనామ నవీన్ కుమార్.
- అరుదైన బి నెగిటివ్ బ్లడ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన ట్రస్టు సభ్యులు శాస్త్రి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,** భద్రాచల పట్టణంలోని శ్రీ సురక్ష హాస్పిటల్ లో చర్ల మండలం చర్ల గ్రామానికి చెందిన బి నాగమణి జ్వరంతో బాధపడుతూ రక్త కణాల సంఖ్య 44 వేలకు పడిపోయి చికిత్స పొందుతుంది. వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించడంతో రక్తం కోసం ఆశ్రయించగా వెంటనే స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యం లో ట్రస్ట్ సభ్యులు వనమా నవీన్ కుమార్ 41 వసారి ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి మహిళను ఆదుకున్నారు. అలాగే భద్రాచలం పట్టణంలోని జీవన్ హాస్పిటల్లో ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాజు పల్లి గ్రామానికి చెందిన రేగ సురేంద్ర మలేరియా జ్వరం, రక్తహీనతతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. రవీంద్ర యొక్క బ్లడ్ గ్రూప్ అరుదైన బి నెగిటివ్ కావడంతో రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్టు దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు శాస్త్రి ద్వారా అరుదైన బి నెగిటివ్ బ్లడ్ రక్తదానం చేసి పేషెంట్ ను ఆదుకున్నారు.
ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వివిధ శాఖల సమన్వయంతో నీటి సంరక్షణ పనులు నిర్వహణ...




- జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 21:** జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో నీటి సంరక్షణ పనులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు.జలశక్తి అభియాన్ కేంద్ర నోడల్ ఆఫీసర్, కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ సౌరబ్ సింగ్, జలశక్తి అభియాన్ టెక్నికల్ ఆఫీసర్, కేంద్ర భూగర్భ జల శాఖ సైంటిస్ట్ ఉపేంద్ర ధోండే బృందం ఈనెల 21 నుండి 23 తేదీ వరకు 3 రోజుల పర్యటనలో భాగంగా బుధవారం నాడు జిల్లా కలెక్టరేట్ సందర్శించింది. జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులు, పురోగతిని క్షేత్రస్థాయిలో బృందం పరిశీలిస్తుంది.మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పనులు, అటవీ, వ్యవసాయం,భూగర్భ జలాలు, ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృందానికి వివరించడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజ,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవ అధికారి సుభాషిణి, జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టరు జ్యోతికుమార్, మిషన్ భగీరథ ఈ.ఈ. కరుణాకర్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజులురెడ్డి, జిల్లా నీటిపారుదల అధికారి నర్సింహ్మ, నీటిపారుదల శాఖ డి.ఇ. ఖుర్షీద్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. సురేశ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనుంజయ్, వ్యవసాయ శాఖ ఎ.డి.నీలిమ తదితర అధికారులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులను చక్కగా చూసుకోండి

- హాస్టలల్లో నిర్వహణ సక్రమంగా ఉండాలి
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- వసతి గృహ సలహా సంఘ సమావేశంలో ఎమ్మెల్యే అమర్



**పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు 21 సి కె న్యూస్:** హాస్టల్ విద్యార్థులకు ఏమాత్రం ఇబ్బందులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వార్డన్లదేనని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ బీసీ ఎస్సీ వసతి గృహ సలహా సంఘం సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... హాస్టలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. నియోజకవర్గంలోని హాస్టళ్ళ వారీగా విద్యార్థుల సంఖ్యను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైతే ఖాళీలు ఏర్పడ్డాయో అక్కడ విద్యార్థులను భర్తీ చేయాలని సూచించారు. ఇక పక్కాభవనాలు లేక ప్రైవేటు భవనాలలో హాస్టళ్ళ ను నడుపుతున్నామని కొత్త భవనాలను ఏర్పాటు చేయించాలని పలువురు వార్డన్లు కోరారు. ఇక పట్టణంలోని బీసీ హాస్టల్ పురాతన భవనం కావడంతో ఉరుస్తోందని మరమ్మతులు చేయించాలని అధికారులు కోరారు. దీనిపై స్పందించిన ఆయన కొత్త భవనాల ఏర్పాటుతో పాటు హాస్టల్లో సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని, హాస్టలల్లో ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇక విద్యార్థుల మెనూ ను సక్రమంగా పాటించాలని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే పనులు చేయొద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ రోజా, ఎంపీడీవో రాజేష్, ఎంఈఓ బాల సుందరం, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ జగ్గయ్య, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ హైమావతి లతో పాటు నియోజకవర్గంలోని బీసీ,ఎస్సీ హాస్టల్లో వార్డెన్లు పాల్గొన్నారు.

# గంజాయి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

- డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సీఐ చరమందరాజు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 21:** జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు మఠంపల్లి మండల కేంద్రంలోని మోడల్ కాలేజీ అండ్ హై స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, విద్యార్థిని విద్యార్థులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో
సిఐ చరమంద రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలనీ సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు అని బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.
వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపీలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.
డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.
యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో మోడల్ కాలేజీ అండ్ హై స్కూల్ ప్రిన్సిపల్ రమేశ్ కుమార్,ఉపాధ్యాయులు జాకీర్, సైదైయ్య, లక్ష్మాణ్, నాగరాజు మరియు ఉపాధ్యాయుని వాణి, భారతి మేడమ్ అండ్ ఏఎస్ఐ .బి ఆనంద్ నాయక్, కానిస్టేబుల్ వి. విజయ్ కుమార్ , హెూం గార్డు వెంకన్న మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇల్లందు న్యాయవాది జె. యాదగిరి మృతికి సంతాపం.

సంతాపం తెలుపుతున్న న్యాయవాదులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టు ప్రాంగణం లోని బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ ఏర్పాటు చేసిన ఇల్లందుకు చెందిన సీనియర్ న్యాయవాది జె.యాదగిరి న్యాయవాదిగా ఇల్లందులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్గా సేవలు అందించారు. కొత్తగూడెం కోర్టులో కొంతకాలం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్గా జె.యాదగిరి పని చేశారు. ఈ సమావేశంలో న్యాయ వాదులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి కలగాలని కలగాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు ఎమ్మెస్సార్ రవిచంద్ర, దూదిపాల రవికుమార్, న్యాయవాదులు కటికం పుల్లయ్య, జీవీకే మనోహర్రావు, ఏపూరి బాబురావు, అనుబ్రోలు రాంప్రసాదరావు, దుంద్ర రమేష్, రమేష్ కుమార్ మక్కడ్,మనుబోతుల సత్యనారాయణ,దుంద్ర రమేష్, జంగాల పద్మనాభరావు, ఎస్.వి.రామారావు, గాజుల రామమూర్తి, కిలారు పురుషోత్తం,జి. కాంతయ్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి పథం సకల జనహితం మన ప్రజా ప్రభుత్వం..

- నూతన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.
- ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే బాధ్యత నాది..
- గ్రామ పంచాయతీలోని ప్రజల సమస్యలపై సమీక్ష సమావేశం..
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోనీ కొత్తగూడెం, చొప్పాలా గ్రామ పంచాయతీ పరిధిలో 19 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 4 సీసీ రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, అలాగే తుమ్మల గూడెం అనంతారం, పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో 21 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అనంతరం ప్రజా సమస్యలపై గ్రామపంచాయతీ పరిధిలో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకుంటూ అధికారులతో చర్చించారు..
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరి దీవెనలతో భారీ మెజార్టీతో గెలుపొందిన తర్వాత మన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో 40 లక్షల రూపాయలతో చేపట్టి నటువంటి సిసి రోడ్లను అందరి సమక్షంలో ప్రారంభించు కోవడం, శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.. అలాగే సమీక్ష సమావేశంలో ప్రజలతో ఎన్నికల సమయంలో చెప్పినటువంటి సమస్యలన్నీ గుర్తున్నాయని అలాగే ఇంకా సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకురావాలని ఎటువంటి సమస్యలైనా అన్నిటిని పరిష్కరించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు..
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి దక్కే విధంగా చేసే బాధ్యత నాది అన్నారు.. అలాగే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్లుగా ప్రజా ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రైతులందరికీ 2 లక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు..
పినపాక నియోజకవర్గంలో పార్టీ మీద నామీద నమ్మకంతో 35 వేల భారీ మెజార్టీతో గెలిపించి నందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఎటువంటి సమస్యలనైనా కష్టాలనైన తీర్చి అందరికీ న్యాయం చేకూరుస్తానని భరోసా కల్పిస్తూ మరొకసారి అందరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేశారు..అదేవిధంగా మన నియోజకవర్గానికి ఏడాదికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మిస్తామని భరోసా కల్పించారు.. ఈ కరకగూడాన్ని మండలంగా ఏర్పాటు చేసింది నేనేనని మండలంలో ఉన్న 16 గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసే బాధ్యత కూడా నేనే తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండల ప్రజలందరికీ హామీ ఇచ్చారు..
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిదులు, నియోజకవర్గ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, సీనియర్ నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# చట్టవిరుద్ధంగా అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు.

- ఆడ, మగ అంటూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే అనుమతులు రద్దు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్.
- భ్రూణ హత్యలు నేరం, రుజువైతే కఠిన చర్యలు తప్పవు జిల్లా జడ్జి పాటిల్ వసంత్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,భ్రూణ హత్యలు నేరమని, రుజువైతే కఠిన చర్యలు తప్పవని జిల్లా జడ్జి వసంత్ పాటిల్ హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి సమావేశ హాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా బహుళ సభ్య అధికార కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి వసంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చించారు .ఆడపిల్లని ఎదగనియాలని, ఆడ, మగ అంటూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే (పిసి పిఎన్డిటి) యాక్ట్ ప్రకారం ఆయా ఆసుపత్రుల అనుమతులు రద్దు చేయాలని సూచించారు. ఆడపిల్లలపై జరుగుతున్న దాడులను నిరో దించేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అధికారులు ప్రయివేట్ ఆసుపత్రులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భవిచ్చిన ఆపరేషన్లు చేసే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్. భాస్కర్ నాయక్ , పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డా. చైతన్య,డా. బాలాజీ, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దీన్, డీసీపీఓ ఎం.కుమారి తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత...



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 21:అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన నరిగే మత్స్యగిరి గారి కుటుంబానికి అండగా పోలీసు సిబ్బంది,ఇతరులు కలిపి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ విషాద సంఘటనను నాయిని లాలయ్య యాదవ్,బండారి ప్రసాద్ ముదిరాజ్ లు వాట్సాప్ స్టేటస్ పెట్టడం ద్వారా వారి మిత్రులు తెలుసుకొని డబ్బులు పంపి ఆ చిన్నారుల భవిష్యత్తు కొరకు సహాయం చేయండి జరిగింది.మత్స్యగిరి కుటుంబసభ్యులు సహాయం చేసిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.


# భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు గా రత్నపురం శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నిక



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 21:భువనగిరి గణేష్ ఉత్సవ సమితి సన్నాహక సమావేశం స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ నల్గొండ రోడ్ భువనగిరిలో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పట్నం కపిల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సెప్టెంబర్ 7న వినాయక చవితి సెప్టెంబర్ 16న నిమర్జనం ఉంటుందని నిర్ణయించడం జరిగింది ..2024 నుండి 2026 వరకు భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా రత్నపురం శ్రీశైలం ఉంటారని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు అత్యంత వైభవంగా జరగడానికి నా వంతు కృషి చేస్తాను హిందూ ధర్మ రక్షణ కోసం హిందూ సంప్రదాయ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని త్వరలో నూతన పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తానని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారులు సుర్వి శ్రీనివాస్, పట్నం కపిల్, పూస శ్రీనివాస్, కాలేరు లక్ష్మణ్, మెరుగు మధు, ఆకుల మహేందర్, బాల్ శంకర్, నల్లమస్ వెంకటేశ్వర్లు, బండ శ్రీకాంత్, గౌలికర్ కిషన్ జి, రాళ్ల బండి కృష్ణ చారి, పోకల రవీందర్, బెల్లంకొండ సాయికిరణ్, వాసం సాయికిరణ్, కడారి మల్లేష్, మేకల భాను, సూర్వి మణికంఠ , పెంట నితీష్, నామోజు రాజు, సురేష్, భరత్, భాస్కర్, కృష్ణ, వివిధ గణేష్ మండప నిర్వాకర్లు పాల్గొన్నారు

# వదువరులను ఆశీర్వదించిన .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్

సీ కే న్యూస్ ఆగస్టు 22 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ ) చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాసాయిపేట శ్రీనివాస్,మేనకోడల్ పెండ్లి కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మోజమిల్,కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్,సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# పేదింటి పెళ్లికూతురుకు. నేనున్నా అంటూ భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సండ్రుగు శ్రీకాంత్



సీ కే న్యూస్ ఆగస్టు 22 రిపోర్టర్ (కొండి శ్రీనివాస్ )మెదక్ జిల్లా చేగుంట వడయారం గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండలం ఉన్న ప్రతి పేదింటి అడపడుచుకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ మండలం ఉన్న ప్రతి గ్రామం పుస్తే మట్టే లను అందిస్తున్న కాంగ్రెస్ యువ నాయకుడు సండ్రుగు శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్,మోజమిల్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్,సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ నాయక్, సాయి కుమార్ గౌడ్, సయ్యద్ ఉస్సాముద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచంలో మొదటి జర్నలిస్టు మాదిగే





- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం.
- మాదిగలకు 12 శాతం వాటా ఇవ్వాల్సిందే
- మాదిగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి
- జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తాం
- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులుబూరుగుల నాగేందర్ మాదిగ

సికె న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 21:ప్రపంచంలోనే మొదటి జర్నలిస్టు మాదిగేనని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతమ్ అన్నారు బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర ప్రథమ మహాసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు .రాజుల కాలంలో ప్రస్తుత కాలంలో మాదిగలే డప్పులు భుజాన వేసుకోని వీధి వీధిల్లో తిరుగుతూ మొదటి సమాచారం అందించిన తొలి జర్నలిస్టులుగా నిలిచారని గుర్తు చేశారు. మాదిగలంతా గుంపులు గుంపులుగా ఉన్నామని మనకు సమస్యలు సంభవిస్తే ఒక గ్రూపుగా ఉండలేకపోవడం మన జాతి దురదృష్టం అని ఇప్పటికయిన మన జాతి ఒక గ్రూపుగా ఉండాలని అన్నారు.మనమంతా కలిసి పోరాడితే మనల్ని ఆపేవారు రాష్ట్రంలో గాని దేశంలోగాని ఎవరు లేరనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తుఎరిగి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ మాదిగ మాదిగ ఉప కులాల జర్నలిస్టు లు నిజాన్ని నిర్భయంగా రాయడం వలన పలుచోట్ల దాడులు కూడా జరిగాయి అన్నారు . మనమంతా ఐకమత్యంగా ఉండి పోరాడాలని జర్నలిస్టులపై దాడులు జరిగితే చూస్తూ ఊరుకోబోనని సభ ముఖంగా జర్నలిస్టులకు భరోసా కల్పించారు.జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రెడేషన్ కమిటీలలో మనజాతి వారు ఉండేలా తగు చర్యలు తీసుకునేలా ప్రభుత్వంతో మాట్లాడి కమిటీలో ఉండేలాగా చూస్తానని హామి ఇచ్చారు.ముఖ్యంగా మనలాంటి పేద జర్నలిస్టులకు అందనిది ఏదైనా ఉందంటే అది విద్యా వైద్యం అని ప్రతి జర్నలిస్టులకు విద్యా వైద్యం అందేలా జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు అందేలా ముందుండి పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ఇంటి స్థలాలను ఇచ్చేందుకు సిద్దంగా ఉందని ప్రతి మండలంలో ఉన్నటువంటి జర్నలిస్టులకు అందేలా చూస్తానని హామిని ఇచ్చారు.ఎస్సీ వర్గీకరణ మనకు విద్యా వైద్యం , ఉద్యోగాలలో రిజర్వేషన్లు తప్పకుండ కావాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదని గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని గుర్తు చేశారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో కొంతమంది కుల సంఘాల జర్నలిస్టు ఉద్యమాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని అలాంటి వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో వారికి తగిన బుద్ధి చెప్తామన్నారు. ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు హెల్త్ కార్డు ఇవ్వడంతోపాటు ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు ఉద్యమిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బహుజన కళాకారులు పాడిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ మహాసభలో రాష్ట్ర గౌరవ సలహాదారులు వత్తుల రఘుపతి, జిలకర కృష్ణకర్ ,పస్తం సైదులు, సుంచు లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటేపాగ హుస్సేన్, మైలారపు ప్రేమ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శులు సుక్క అశోక్, అంకగల్ల కరుణాకర్ ,దుబ్బ నాగేష్ ,కడియం నాగయ్య, రాష్ట్ర నాయకులు కుమ్మరి ముఖేష్, ఒగ్గు సోమయ్య, సదానందం, కంబాలపల్లి రాములు, పెంద్యాల సుమన్ ,వస్కుల జయరాజు, ఎం పెల్లి ముతేష్ ,చింత ప్రవీణ్ ,గంట వెంకన్న, పూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు






# సంపూర్ణంగా నిర్వహించిన బంద్....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21, సుప్రీం కోర్టు తీర్పు కు వ్యతిరేకంగా దేశ వ్యాప్త బంద్ కు మాల సంఘాల జె ఏ సి పిలుపు మేరకు భద్రాచలం లో బంద్ నిర్వహించారు. ఈ యొక్క బందు నీ ఆర్ టి సి సెంటర్ లో నిర్వహించి ఆర్ టి సి బస్సులను మరియు ఇతర వాహనాలు కిలో మీటర్ల వరకు స్తంభించి మరియు వ్యాపార దుకాణదారులు హెూటళ్ళు విద్య సంస్థలు మూసివేశారు. గత 20 సంవత్సరాల కాలంలో ఇదే భారత అత్యున్నత న్యాయ స్థాన ధర్మాసనం ఈ వర్గీకరణను రద్దు చేసింది మళ్ళీ అదే భారత సుప్రీం కోర్టు వర్గీకరణను రాష్ట్రాల వారీగా చేసుకోమనడం విడ్డూరంగా ఉందని కొన్ని రాజకీయ పార్టీలు వారికి అనుగుణం గా తీర్పు వెలువరించే విధంగా రాజకీయ కుట్రలు పన్ని ఐక్యంగా ఉన్న అట్టడుగు వర్గాలు అన్నదమ్ములు లాగ కలిసి ఉన్న దళితుల మధ్య చిచ్చు పెట్టి రిసర్వేషన్ ను పూర్తిగా తీసివేసే కుట్ర జరుగుతా ఉన్నదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 లో ఎక్కడ విభజించమని లేదని ఈ యొక్క తీర్పు ను సుప్రీం కోర్టు రద్దు చేసే వరకు మాల మాల ఉపకులాలు కలిసి పోరాడతామని రాబోవు రోజుల్లో అనేక ఉద్యమాలు చేసి ఏవైతే రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతు తెలుపుతున్నాయో వాటిని రాబోవు రోజుల్లో ఓడించడానికి కంకణం కట్టుకుని బంగాళాఖాతం లో బొందపెడతామని గతం లో కొన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతు ప్రకటిస్తే మాలలు ఆ పార్టీలను ఓడించడం గుర్తుంచు కోవాలని మాట్లాడటం జరిగింది ఈ యొక్క బంద్ లో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అల్లాడి పాల్ రాజ్ , దాసరి శేఖర్, దాసరి నరేష్, దేగల వంశీ , సరేళ్ల వెంకటేష్ , దేగల శివ ,సాదనపల్లి సతీష్, సూరిబాబు, రాజు, వెంకట్, సందీప్ , మున్నా ,రాఘవ, శ్రీను, సురేష్, సతీష్, ప్రవీణ్, రామకృష్ణ , జయరాజ్ ,రమాదేవి, తదితరులు పాల్గొన్నారు..

# పొదెంకు పట్టాభిషేకం...!

- కార్పొరేషన్ చైర్మన్ హెూదాలో భద్రగిరికి పొదెం వీరయ్య.
- పుణ్యక్షేత్రంలో 'పొదెం'కు పౌర సన్మానం.
- వేడుకకు హాజరుకానున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క.
- పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా.
- ఏర్పాట్లను పూర్తిచేసిన కాంగ్రెస్ శ్రేణులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12, భద్రాచలంలో 'పొదెం'కు నేడు పౌర సన్మానం...! తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పోదాం వీరయ్య బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే. చైర్మన్ హెూదాలో తొలిసారి వీరయ్య గురువారం భద్రాచలం వస్తున్నారు. పట్టణం లోని కేకే ఫంక్షన్ హాల్లో వీరయ్య గారికి కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పౌర సన్మానం గావించనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను భావించారు. ఈ పౌర సన్మానం కు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరుకానున్నాయి.

**వీరయ్య పౌర సన్మాన వేడుకకు హాజరుకానున్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.**

భద్రాచలంలో నిర్వహించిన ఉదయం వీరయ్యకి పౌర సన్మాన కార్యక్రమానికి... తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారికంగా పర్యటన ఖరారైంది. పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కూడా హాజరు కానున్నారు. పట్నంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద... పెద్ద ఎత్తున స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కేకే ఫంక్షన్ హాల్ లో పౌర సన్మాన సభ జరుగుతుంది.

**మారుమూల ప్రాంతం నుంచి ఎదిగిన ఆదివాసీ నేత**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మంగపేట మండలం, తొండియా లక్ష్మీపురం గ్రామం వీరయ్యది. 1966 జనవరి 2వ తేదీన సమ్మయ్య, రాధాబాయి దంపతులకు జన్మించారు. సతీమణి పద్మ. ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వీరయ్య ఎంఏ పట్టా పుచ్చుకున్నారు.పొదెం వీరయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ పార్టీ తరఫున ములుగు ఎమ్మెల్యేగా పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అజ్మీర చందూలాల్ పై 14,055 ఓట్ల మెజార్టీతో గెలుపొంది 11 వ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వీరయ్య తొలిసారిగా అడుగు పెట్టారు. 2004లో ములుగు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి సీతక్క పై 14,594 ఓట్ల మెజార్టీతో వీరయ్య గెలుపొందారు. 2018 భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగి టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పై 11,785 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.2023 భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో వీరయ్య ఓటమి చెందారు. ఇదిలా ఉండగా పొదెం పై అపార నమ్మకం, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలకు గాను కాంగ్రెస్ అధిష్టానం కూడా పొదెంకు సముచిత స్థానం కల్పించింది. తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించింది.

ప్రజా ప్రతినిధి గానే కాకుండా కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు వీరయ్య పరమయ్యాయి. ఆది నుంచి వీరయ్య కాంగ్రెస్ కు వీర విధేయుడుగా ఉంటూ వచ్చారు. కాంగ్రెస్ అధిష్టానం వీరయ్య పై నమ్మకంతో పలు పదవులను అప్పజెప్పింది. ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులుగా, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా వీరయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈసారి భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య ఓటమిపాలైనప్పటికీ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ, అనంతరం జరిగిన ఎంపీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులకు భారీ మెజార్టీ రావటంలో వీరయ్య క్రియాశీలక పాత్ర పోషించారు.పొదెం వీరయ్యకు విలువల వీరన్న గా మంచి పేరు ఉంది. భద్రాచలం ఎమ్మెల్యేగా వీరయ్య పనిచేస్తున్న సందర్భంలో...రాష్ట్రంలో దాదాపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు టిఆర్ఎస్ వలవేసి తమ పార్టీలోకి లాక్కోవడం జరిగింది.ఆనాడు కాంగ్రెస్ లో కేవలం నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే మిగలగా, అందులో వీరయ్య ఒకరు కావడం గమనార్హం.టిఆర్ఎస్ లోకి వీరయ్య వస్తే కోట్లాది రూపాయలు,మంత్రి పదవి సైతం ఇస్తానని టిఆర్ఎస్ ఆఫర్లపై ఆఫర్లు ఇచ్చినప్పటికీ...మూడు రంగుల కాంగ్రెస్ జెండాని విడవక కాంగ్రెస్ వీర విధేయుడుగా నిలిచారు

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న అంగన్వాడీ టీచర్ మేడి సుభాషిని



**తల్లాడ ఆగష్టు 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ: స్థానిక మండల కేంద్రంలో మల్లవరం గ్రామానికి చెందిన మేడి సుభాషిని , బెస్ట్ అంగన్వాడీ టీచర్ అవార్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీద తీసుకున్నారు . ఈ సందర్భంగా సుభాషిని అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ, ఈ అవార్డు రావడానికి మా భర్త మేడి రామారావు ప్రోత్సాహం చాలా ఉన్నది ఎప్పుడు నన్ను ప్రోత్సహించేవారు విధి నిర్వహణలో నాకు తోడుగా ఉండి నేను ఇంకా బాధ్యతగా పనిచేసే విధంగా సూచన సలహాలు ఇచ్చేవారు నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పకు వచ్చారు అంతేకాకుండా గ్రామస్తులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు, అవార్డు రావడంతో మల్లవరం గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో సంతోషకరమైనటువంటి వాతావరణం చోటుచేసుకుంది గ్రామస్తులందరూ చుట్టుపక్క ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు,

## పిల్లలకోసం వేమన శతకాన్ని ప్రచురించడం అభినందనీయం.

- గార్లపాటి పాపాచలం, బొల్లేపల్లి సత్యనారాయణ రాజు స్మారక ప్రచురణ వేమన శతకాన్ని ఆవిష్కరించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** విద్యార్థి దశలో మాతృభాష, నైతిక విలువలు అభివృద్ధి చెందడానికి వేమన శతక పద్యాలు ఎంతగానో ఉపయోగపడుతాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో గార్లపాటి పాపాచలం, బొల్లేపల్లి సత్యనారాయణ రాజు స్మారక ట్రస్ట్ ప్రచురించిన వేమన శతక పద్యాల పుస్తకాన్ని రాగమయి ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న విపరీత పోకడలు చూస్తున్నపుడు విద్య,విలువలు ఈ రెండింటినీ విద్యార్థి దశలో చెప్పాల్సిన ఆవశ్యకత ఉందనిపిస్తున్నదని అన్నారు.విద్యాశాఖ సత్తుపల్లి మండల నోడల్ ఆఫీసర్ యన్.రాజేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలలో ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమం ఎఫ్. ఎల్.యన్.కు వేమన శతక పద్యాలు పఠన లేఖనాలకు ఎంతగానొ ఉపయోగపడతాయని అన్నారు.ఎంఈఓ. చెల్లంచర్ల వెంకటేశ్వర రావు అభినందనలు తెలిపారు.

పుస్తక ప్రచురణ కర్తలు రామకృష్ణ, మధుసూదన రాజు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్ళుగా తమ తండ్రుల స్మారక ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న వివిధ సాహిత్య ప్రక్రియల గురించి వివరించారు. సత్తుపల్లి మండలంలోని అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలకు ఈ శతక పుస్తకాలు ఉచితంగా అంద చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి తహశీల్దారు యోగేశ్వరరావు,సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్,పునుకొల్లు నీరజ,ట్రస్మా జిల్లా,మండల అధ్యక్షులు నాయుడు వెంకటేశ్వరరావు,పసుపులేటి నాగేశ్వరరావు,లైవ్ సంస్థ నిర్వాహకులు గంద్ర కిషోర్ రెడ్డితో పాటు వినుకొండ కృష్ణ,దొడ్డా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి లేకుండా వ్యాపారం చేసే అవకాశం

- రోజుకు 2-4 గంటలు పని చేయడం ద్వారా నెలకు 10000/-నుండి 10,0000/-లక్ష రూపాయలు సంపాదించుకునే అవకాశం -
- 3 తరాల వరకు సంపాదించుకునే అవకాశం
- 3-5 సంవత్సరాలు పార్ట్ టైం లేదా ఫుల్ టైం బిజినెస్ చేస్తే మూడు తరాల వరకు ఆదాయం వచ్చే అవకాశం
- సర్వశ్రీ మల్లికార్జున్(క్రౌన్ డైరెక్టర్)



**సికె న్యూస్ చౌటుప్పల్ మండలం ప్రతినిధి( శ్రీనివాస్) ఆగస్టు 21:** ఎలాంటి పెట్టుబడి లేకుండా మీకున్న పరిచ4యాలతో "విస్టేజ్"అనే మల్టీ ఇంటర్నేషనల్ కంపెనీలో ఎలాంటి రుసుము చెల్లించకుండా మీ పేరు నమోదు చేసుకుని రోజుకు 2-4 గంటలు పనిచేయడం ద్వారా నెలకు 10,000/-నుండి 100000/-లక్ష రూపాయల వరకు సంపాదించుకునే సువర్ణవకాశం ఉందని కంపెనీ క్రౌన్ డైరెక్టర్ సర్వశ్రీ మల్లికార్జున్ గారు తెలిపారు.బుధవారం ఆమె పత్రిక విలేకరితో మాట్లాడుతూ మా కంపెనీలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ అంటే మహిళలు,విద్యార్థులు, వ్యాపారస్తులు,రిటైర్డ్ ఉద్యోగులు,ఉద్యోగులు అదనపు ఆదాయం సంపాదించుకునే అవకాశం ప్రతి ఒక్కరికి కంపెనీ అవకాశం కల్పిస్తుందన్నారు.మీకు ఆదాయం ప్రారంభం అయిన తర్వాత "త్రీ జనరేషన్ ప్లాన్"అనగా మూడు తరాల వరకు మీకు,మీ పిల్లలకు,వారి పిల్లలకు మూడు తరాల వరకు ఆదాయం పొందే అవకాశం కంపెనీ కల్పిస్తుంది అన్నారు. ఆదాయం ప్రారంభం అయిన తర్వాత ఫుల్ టైం గా పని చేస్తూ దాదాపు నెలకు 100000/-ఒక లక్ష కు పైగా ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉందన్నారు.మీరు చేస్తున్న పనికి ఎలాంటి ఆటంకం లేకుండా మీరున్న గ్రామంలో లేదా పట్టణంలో మీరు ఆదాయం సృష్టించుకునే అద్భుతమైన అవకాశం కంపెనీ కల్పిస్తుందన్నారు. ఇక్కడ చదువుతో సంబంధం లేదని, పెట్టుబడి లేకుండా జీవితంలో తమ కుటుంబ బాగోగులు చూసుకుంటూ ఏదైనా సాధించాలనే పట్టుదలతో కష్టపడే మనస్వత్వం ఉంటే జీవితంలో మీకుండే ఉన్నతమైన మీ కలలను సహకారం చేసుకునే అవకాశం కంపనీ కల్పిస్తుందన్నారు. ఆగస్టు 22 గురువారం ఉదయం 10:00 గంటలకు చౌటుప్పల్ మండలం కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్1వ అంతస్తు(పాత విష్ణు థియేటర్)నందు కంపెనీ సెమినార్ ఉంటుందని,ఈ సెమినార్ లో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవాలని తెలిపారు.వివరాలకు 7989998527 నెంబర్ కు ఫోన్ చేసి తమ అభిప్రాయాలను తెలుపగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఆడెపు భాస్కర్,డాక్టర్ ఆకుల ఉప్పలయ్య,చామట్ల రాంబాబు,కూచిమల్ల భగవంత్,మండ్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫార్మర్ నెపంతో ఒక దళిత మహిళను హతమార్చడం హేయమైన చర్య.- ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,**మావోయిస్టు పార్టీని వీడి బయటకు రావాలనుకున్న ఒక దళిత మహిళను అతికిరాతకంగా చంపి,చర్ల మండలం చెన్నాపురం గ్రామ శివార్లలో మృతదేహాన్ని పడేసిన మావోయిస్టులు.

చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చెన్నాపురం గ్రామ శివారులో స్థానికుల సమాచారం మేరకు ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. బంటి రాధా( నీల్సు) అను 25 సంవత్సరాల మహిళను మావోయిస్టులు అతికిరాతకంగా చంపి అక్కడ పడివేశారు. మృతురాలి గురించి వివరాలు సేకరించగా హైదరాబాద్ వాస్తవ్యురాలైన రాధ ఇంటర్మీడియట్ ( డి ఎం ఎల్ టి ) చదివి 2018లో మావోయిస్టు పార్టీలో చేరింది. ఈమె ఏ ఓ బి లో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీలో ఏరియా కమిటీ మెంబర్ గా పని చేస్తున్నదని తేలింది. మావోయిస్టు పార్టీ నాయకుల వేధింపులు తట్టుకోలేక పార్టీని వేడి జనజీవన స్రవంతిలో కలవాలనుకున్న బంటి రాధా( నీల్సు) ను పోలీసులకు సమాచారం అందిస్తున్నదనే నెపంతో అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య. సమన్యాయం, సామాజిక న్యాయం అంటూ మాటలు చెప్పే మావోయిస్టు




పార్టీ నాయకులు లొంగి పోవాలనుకునే ఇతర సభ్యులను ఎందుకు వదిలేస్తున్నారు. దళితురాలైన రాధను ఎందుకు చంపారో సమాజానికి సమాధానం చెప్పాలి.ఇట్టి విషయంలో చర్ల పోలీస్ స్టేషన్లో సి ఆర్ నెంబర్. 81/2024 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టరు

# వానాకాలం రైతు బంధు వెంటనే ఇవ్వాలి.



- సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్ డిమాండ్ చేశారు.
- కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్ పాల్గొన్నారు, వారు ఈ సమావేశాని కి ఉద్దేశించి మాట్లాడుతూ రైతు భరోసా ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ఇప్పటికీ దానిపై స్పష్టమైన ప్రకటన చేయడం లేదని అన్నారు రబీ సీజన్ లో గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రైతు బంధునే లేటుగా ఇచ్చి చేతులు దులిపేసుకు నేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు రేవంత్ సర్కార్ ఇప్పుడు వానాకాలం పంటలు ప్రారంభమై రోజులు గడిచిపోతున్న సర్కార్ లో ఎలాంటి చలనం లేకుండా పోతుందని ఒకపక్క రుణమాఫీ పై రైతుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుందని అర్హులైన చాలామందికి రుణమాఫీ సక్రమంగా జరగడం లేదని దీంతో రైతులు బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్నారని అన్నారు. మరోపక్క వానాకాలం పంటల సాగులో రైతులు మునిగిపోయారు ఈ నేపథ్యంలో వారికి అందాల్సిన పెట్టుబడి సాయం వారికి అంద కుండ పోతుందని అన్నారు. రైతు భరోసా ఇస్తారా లేదంటే రైతు బంధునే ఇస్తారా అన్న తర్జనభర్జనలో రైతులు ఉన్నారని అన్నారు, సమయానికి ఇంత పెట్టుబడి సాయం అందితే రైతులకు ఎంతో ఆసరా అవుతుందని గత ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని ప్రారంభిస్తే క్రమేపి ఆ పథకం లక్ష్యాన్ని నీరు గార్చేలా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తుందని అన్నారు, ఇస్తానన్న రైతు భరోసా ఇవ్వకుండా రైతులపై భారం మోపుతోందని విమర్శించారు, రైతులు ఆశగా ఎదురు చూసిన రుణమాఫీ పై రకరకాల కండిషన్లు పెడుతూ దాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఇంకా నాన్చుడు ధోరణిలోనే సర్కారు పనిచేస్తుందని అన్నారు వానాకాలం దాటిపోతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడం రైతులను నిరశకు గురి చేస్తుందని పంట సాగు కోసం అప్పులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారని అన్నారు రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్ నుంచి రైతుబంధులో మార్పులు వస్తాయని రైతుల ఆశించారు కానీ ఫలితం లేకుండా పోయిందని అన్నారు,

రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ ఎకరాకు రూ 5000 ఇచ్చింది అయితే కాంగ్రెస్ దాన్ని రైతు భరోసాగా పేరు మార్చి ఎకరాకు రూ 7500 ఇస్తామని ప్రకటించి వరకు ఇవ్వకుండా రైతులకు మోసం చేస్తూ వస్తుందని అన్నారు కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది కానీ అధికారం చేపట్టాక ఎవరికి కౌలు భరోసా ఇవ్వలేదని అన్నారు రబీ సీజన్ లో కుడా ఎకరాకు రూ 5000 మాత్రమే ఇచ్చిందని కౌలు రైతులను అసలు పరిగణలోకి తీసుకోలేదు దీంతో ఖరీఫ్ సీజన్ లో అయిన పరిస్థితి మారుతుందని రైతు భరోసాను ప్రభుత్వం ఇస్తుందని అందరూ భావించారు కానీ వాస్తవ పరిస్థితులు దానికి విరుద్ధంగా ఉన్నాయి రైతు రుణమాఫీ చుట్టే అధికార గణమంతా ఉంటే ఇక రైతు భరోసా ఎప్పుడు ఇస్తుందో అర్థం కావడం లేదని అన్నారు ఇదిలా ఉంటే రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా కౌలు రైతులు 25 లక్షల వరకు ఉంటారని కౌలు రైతులను గుర్తించే విధి విధానాలను మంత్రివర్గ ఉపసంఘం ఇంకా ఖరారు చెయ్యనే లేదు ఇవన్నీ పూర్తి అయితే కానీ రైతు భరోసా పడే అవకాశం లేకుండా పోయిందని ఇటు రైతు బంధు రాక అటు రైతు భరోసా పడక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను కౌలు రైతులకు కూడా కౌలు రైతు భరోసాను వెంటనే ప్రకటించకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా కార్యదర్శి బాధవత్ సురేష్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి....

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- సింగల్ యూజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు
- రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండాలి
- మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి



**సి కె న్యూస్/మంథని, ఆగస్టు - 21:**

డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇన్ ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచించారు.

బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు.

ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో అమర్చిన పరికరాలు, రోగులకు అందించే సేవలు తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటుచేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం, సీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇక్కడ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా వైద్యులు సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు.

డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని, అదేవిధంగా మహాదేవపూర్ ఆసుపత్రిలో కూడా ఐదు పడకల డయాలసిస్ కేంద్రం రోగులకు సేవలు అందిస్తుందని మంత్రి తెలిపారు.

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో సింగిల్ యూసెజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. డయాలసిస్ సేవలు అందుకుంటున్న రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి....

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- 165 మహిళా సంఘాలకు 20.67 కోట్ల బ్యాంక్ లింకేజ్ యూనిట్ల పంపిణీ
- అభివృద్ధి లో ఆదర్శవంతంగా మంథని తీర్చిదిద్దుతాం
- 13.95 కోట్లతో 7 ప్యాకేజీలలో అభివృద్ధి పనులు
- మంథనిలోనే అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి




**సి కె న్యూస్/ మంథని, ఆగస్టు - 21:** మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, మహిళలు వ్యాపారాలలో రాణించి గొప్పగా ఎదగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.

బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు మంథనిలోనే అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు.

15వ ఆర్థిక సంఘం నిధులు 24 లక్షల 50 వేల రూపాయలతో మంథని పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన 3 స్వచ్ఛ ఆటో లను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అభివృద్ధిలో మంథని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 13 కోట్ల 95 లక్షల రూపాయలతో 7 ప్యాకేజీలలో మంథని పట్టణంలోని ప్రతి వార్డుకు సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు కల్పించేలా శంకుస్థాపన చేసుకున్నామని, ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

మంథని పట్టణంలో నూతన పురపాలక భవనం, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పలు పథకాలను అమలు చేశామని తెలిపారు.

మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని, వచ్చే 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలు అందజేసి మహిళలచే వివిధ వ్యాపార వాణిజ్య యూనిట్ల స్థాపనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

గతంలో తమ ప్రభుత్వ హయాంలో పావుల వడ్డీ పథకాన్ని ప్రారంభించి స్వ శక్తి మహిళా సంఘాల సభ్యులను లక్షాదికారులను చేశామని మంత్రి గుర్తు చేశారు. మహిళలచే 12 రకాల వాణిజ్య వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు గుర్తించామని, మార్కెట్ లో డిమాండ్ ప్రకారం వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

మంథని ప్రాంతంలో 40 లక్షల వ్యయంతో 25 మహిళా సంఘాలచే మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం 165 మహిళా సంఘాలకు 20 కోట్ల 67 లక్షల బ్యాంక్ లింకేజీ రుణం పంపిణీ చేస్తున్నామని, వీటినీ మహిళలు వినియోగించుకుని వ్యాపార రంగంలో ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు విషయంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. ఒక సంవత్సర కాలంలో క్వాలిటేటివ్ చేంజ్ రావాలని, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు సద్వినియోగం అయ్యే విధంగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని మంత్రి సూచించారు.

ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వల్ల మంథని వెనుకబడిందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు వ్యాపార రంగంలో ఎదగాలని ఎంపీ కోరారు. మంథని పట్టణంలో నేడు ప్రారంభించిన 3 స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగుపడే విధంగా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మరియు కౌన్సిలర్స్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతతకు నిలయంగా భక్త రామదాసు ధ్యాన మందిరం

- ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం
- రామదాసు ధ్యాన మందిర ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి
- పాత జ్ఞాపకాలను పదిలం చేయడం సంతోషకరం: ఎంపీ రఘురాం రెడ్డి






**సికె న్యూస్ ప్రతినిధి,నేలకొండపల్లి:** శ్రీ సీతారాముల వారి జీవిత విశేషాలు, భక్త రామదాసు భక్తిని కళ్ళకు కట్టినట్లు కుడ్య చిత్రాలతో కూడిన భక్త రామదాసు ధ్యాన మందిరం ప్రశాంతతకు నిలయంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో భక్త రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో నిర్మించిన ధ్యాన మందిరాన్ని మంత్రి పొంగులేటి ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, ధ్యాన మందిరంలోని నిర్మాణ శైలిని ఆసక్తిగా పరిశీలించారు. కొన్ని శతాబ్దాల కిందట భక్త రామదాసు జీవించిన గృహంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాములోరి మీద ఉన్న అపారమైన దైవ భక్తితో భద్రాచలంలో దేవాలయాన్ని కట్టించారని.. అంతటి మహా భక్తుని ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భక్త రామదాసు నిర్వాహక కమిటీ బాధ్యుల సూచన మేరకు..ఈ ఆడిటోరియం చుట్టూ ప్రహరీ నిర్మిస్తామని అభయమిచ్చారు. నేలకొండపల్లిని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ఇక్కడ బౌద్ధ స్థూపాన్ని అభివృద్ధి చేస్తామని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా చూస్తామని తెలిపారు. మార్పు రావాలని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, వారి సంక్షేమమే తమ లక్ష్యం అని అన్నారు. రాములోరి కోసం భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసనీ..ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. అన్ని వర్గాల సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని ప్రకటించారు.

ఇది చాలా శుభ పరిణామం..: ఖమ్మం ఎంపీ

శతాబ్దాల కిందట భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి దేవస్థానాన్ని కట్టించిన భక్త రామదాసు పేరిట ధ్యాన మందిరాన్ని నిర్మించడం ఎంతో శుభ పరిణామం అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఇక్కడ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోయిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత...

పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు ఆగస్టు21 (సి కే న్యూస్)** పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు వ్యక్తులు పోగొట్టు కున్న మొబైల్ ఫోన్లను బుదవారం బాధితులకు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అంద జేశారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దాదాపు కొన్ని రోజుల క్రితం వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు.బాధితులు సీఈఐఅర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా వారి మొబైల్ ఫోన్ ను గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.ఎవరైనా సెల్ పోన్ పోగొట్టుకున్నట్లయితే వివరాలను సీఈఐఅర్ ఫోర్టల్ నమోదు చేస్తే ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది.అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందించాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కోరారు.మొబైల్ తిరిగి తమ చేతికి వచ్చినందుకు సిఈఐఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిందని తిరిగి మొబైల్ ను ఎస్ఐ చేతుల మీదుగా తీసుకోవడంతో వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వారివి వెర్రి కూతలు..మావి అభివృద్ధి బాటలు




- రైతు రుణమాఫీ సహా.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- టీ ఎస్ పీఎస్సీ ని ప్రక్షాళన చేశాం
- జాబ్ కేలెండర్ తో నిరుద్యోగులకు అండగా నిలుస్తాం
- రైట్ ఛాయిస్- శీనన్న ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి
- గతంలో మాదిరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచన
- మంత్రి పొంగులేటి సేవాభావం అభినందనీయం: ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం రూరల్:సికె న్యూస్** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్షం, దానికి తోడైన మరో విపక్షం వెర్రి కూతలు కూస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. బుధవారం రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంపును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాదిగా హాజరైన నిరుద్యోగ అభ్యర్థులను, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రజలు మార్పు కోరుకుని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసుకోమని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 45 రోజుల్లోనే టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేశామని, పేపర్ లీకేజీలు లేకుండా నిరుద్యోగుల నమ్మకాన్ని పొందామని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని రూ.31వేల కోట్లతో అమలు చేస్తున్నామని తెలిపారు.

నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంది..

ఈ ప్రభుత్వానికి పేదలు, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోటీ పరీక్షలను రద్దు చేయించి నిరుద్యోగులను రెచ్చగొట్టాలని బీఆర్ఎస్ వారు, వారి తొత్తు పార్టీ చూస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు.

జిల్లాలో త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ఏర్పాటు చేయిస్తా

నిరుద్యోగుల భవితవ్యానికి భరోసా కల్పించేలా హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ను ప్రారంభించుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు మరో వంద మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని అన్నారు.

త్వరలోనే జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.


# యాదాద్రి స్వామివారికి వైభవంగా మొక్కు జోడు సేవ



**యాదాద్రి యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా, సి కె న్యూస్ ఆగస్టు 21 :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి వెండి మొక్కు జోడు సేవ అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం సాయంత్రం స్వామివారిని అమ్మవారిని గరుఢ వి హనంపై అధృష్టంపజేసి. వేదమంత్రాలతో అర్చించారు. ఆనంతరం మాఢ వేధుల్లో మంగళ వాయిద్యాలతో సేత్ర పర్వంగా ఊరేగించి. మంగళ నే రాజనాలు సమర్పించారు. జోడు సేవలో భక్తులు పాల్గొని మొక్కులు చె ల్లించుకున్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న స్కేటింగ్ కోచ్ కె సురేష్






**ఖమ్మం సీకే న్యూస్ ప్రతినిధి :** ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు ఎంతో మంది విద్యార్థులను రోలింగ్ స్కేటింగ్ క్రీడల్లో శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీ పడే విదంగా తీర్చిదిద్దినందుకు గాను స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కోచ్ కె సురేష్ ను జిల్లా కలెక్టర్ ముజ్జమిల్ ఖాన్ ప్రశంస పత్రం ఇచ్చి అభినందించారు. అంతేకాకుండా ప్రతి ఏడాది రాష్ట్ర జాతీయ స్థాయి లె కాకుండా అంతర్జాతీయ స్థాయి వెళ్లే విదంగా తోడ్పాటు చేయాలని క్రీడలకు కావలసిన సహకారాన్ని అందిస్తాం అన్నారు.

# రేపు యాదగిరిగుట్ట కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రాక.

**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆగస్టు 21 సికె న్యూస్ :** ఉదయం 9 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ హరీశ్ రావు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుంటారు.

కావున యాదగిరిగుట్ట మండలం లోని మల్లాపురం, దాతరుపల్లి, జంగంపల్లి, రాళ్లజనగం, లప్పనాయక్ తండా, మైలారిగూడెం, సైదాపురం, మాసాయిపేట, వంగపల్లి, చోల్లేరు, మహబూబ్ పేట, మర్రిగూడెం గ్రామాల మరియు యాదగిరిగుట్ట పట్టణం లోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, యువజన, విద్యార్థి, వివిధ బీఆర్ఎస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు ఉదయం 9 గంటలకు యాదగిరిగుట్ట స్వామివారి పాదాల వద్దకు రాగలరు.స్వామివారి దర్శనం అనంతరం హరీశ్ రావు.




ఆలేరు లో రైతులకు మద్దతుగా రుణమాఫీ కానీ రైతులతో ధర్నాలో పాల్గొంటారు.కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటూ మీకర్రె వెంకటయ్య బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండలపార్టీ - ప్రెసిడెంట్